# మనస్తత్వాలు

వసారాలో వేళ్లాడగట్టిన హరికేన్‌లాంతరు మందంగా వెలుగుతూ వుంది. రెండుమూడు రెక్కలపురుగులు లాంతరు చుట్టూ తిరుగుతున్నయ్. అందరూ పప్పన్నాలు తిని పడు కొన్నారు, చుట్టాలతోసహా. మధ్య మధ్య వొకరిద్దరు చంటి పిల్లలు ఏడుస్తున్నారు, ఆ నిశ్శబ్దాన్ని భంగపరుస్తో. వాళ్ళ తల్లులు ఏ కాంతిలోకంలో స్వప్నాలు కంటున్నారో, ఏ అను భవాలను నెమరుకు తెచ్చుకొని జలదరించి, సిగ్గుపడి, చిరుగా నవ్వుకొంటున్నారో ఈ దౌర్భాగ్యుల కేం తెలుసు?

మధ్యయింట్లో వుత్తరపువేపు గదినుంచి గుసగుసలు వినిపిస్తున్నాయి. గాజుల చప్పుడు అనంగీకార సూచకమైన చిన్నచిన్న ధ్వనులతో గదిలోనుంచి. వూదొత్తులు, నేతి మిఠాయి దినుసులు, అత్తరులవాసన వసారా అంతా నిండి పోయింది.అందరూ పడుకు నేవున్నారు. కొంతమంది మాత్రమే మేలుకొనివున్నారు కళ్ళుమూసుకొని. ఆ వాసనలు, గుస గుసలు వాళ్ళల్లో తమ పూర్వపు అనుభవాలను రేపు తున్నాయి. మనసులోనే ఆనందిస్తున్నారు,సిగ్గుపడుతున్నారు, నవ్వుకొంటున్నారు.

గదిలోవున్న కార్యపు పెళ్లికొడుకు పూర్ణమ్మను బలవంతం చేస్తున్నాడు. ఆ విషయం ప్రతి సందులోనించీ చూసి, తృప్తిపడి, గరిపొడిచిన శరీరాలను, ఆడవాళ్లు బైటికి చేర్చి చాలాసేపయింది.

సీతారామయ్య మంచం పందిరికింద వేసుకొన్నాడు. ఆయనకు నిద్ర రావటల్లేదు. కూతురు కార్యానికి అతను

అంచనా వేసిన దానికంటే ఎక్కువ ఖర్చయింది. మంచాన్ని కొంచెం దూరంగా లాక్కొని, కాసిని మంచినీళ్ళు తాగి, గొంతుదాకా దుప్పటి కప్పుకొని కళ్ళుమూసుకొన్నాడు. మరొక రోజునయినట్లయితే, అతనుచేసిన చాకిరికి దివ్యమైన నిద్రిలో వుండాలిసింది. అదేంఖర్మమో ఎంతప్రయత్నించినా అతనికి నిద్రరావటంలేదు. ఎంత కాదనుకొన్నా వెధవమనస్సు కూతురు అల్లుడు వున్న గదివేపే పోతోంది.

ఇప్పటికి వాళ్ళేంచేస్తుంటారో! సీతారామయ్యకు తన గర్భాదానంనాటిరాత్రి జ్ఞాపకానికొచ్చింది. అప్పటికి తన కెంత వయస్సేం? ఇప్పుడు రాజారావుకున్నంతేగా! రాజారావుకుమల్లేనే అప్పుడు తనూ కండలు మెలితిరిగి మిసమిసలాడుతుండేవాడు. మామగారు తనకు అత్తాకోడలంచు పంచెలు పెట్టలేదనిఅలిగాడు—రాజారావు గడియారం ఇవ్వలేదని అలిగినట్టు. అయినా ఆ కోపం ఎంతసేపు వుండిచచ్చిందిలే? మొదట్లో నాగమ్మను పలకరించగూడదనుకొన్నాడు. మామ పంచెలు పెట్టని కసిని భార్యమీద చూపించాడు. నాగమ్మ మనసులో నొచ్చుకొందిట అప్పుడు. ఆ సంగతి తరవాత చాలాకాలానికి తెలిసింది తనకు...

ఆ రాత్రి తను ఎంతగొప్పగా అమృతఝురుల్లో మునిగినట్లు అయ్యాడు! నాగమ్మ తలుపు దగ్గరే నిలబడింది. ఎర్రగా తేలుకుమల్లే కొర్నాటిచీర కట్టుకొంది. గుత్తంగా రవికతొడిగింది. మెళ్లో కంటె, కాసులు, పులిచేరునాను, చేతికి దండకడియం—వాళ్ళమేనత్తది. తనకింకా స్పష్టంగా జ్ఞాపకముంది, వెధవది ఆరాత్రి ముద్దబంతిపూలు పెట్టుకొని వాలు

జడ వేసుకొంది నాగమ్మ. తను మంచంమీద కూచుని రమ్మని పిలిచాడు. ముందు ఆ పిలుపు తనను కాదనుకున్నట్లుగానే వూరుకొంది నాగమ్మ. తను దిగి నవ్వుతూ నాగమ్మ చెయ్యిబట్టుకొని లాగాడు. అది బలవంతాన విడిపించుకొని తిరిగి తలుపుదగ్గర కెళ్లి నిలబడింది. నిజంగా అప్పుడతని కెంత కోపమొచ్చింది! అట్లా జడ చేతికి మెలిక వేసుకొని నెత్తురు కక్కేట్టు కొడదామనుకొన్నాడు. కానీ, వెధవమనస్సు—దాని చిన్నముఖం చూడంగానే కొట్టబుద్ధెయ్యలేదు. దగ్గిరికి వెళ్ళి కావిలించుకొని, కాటికకళ్ళమీద, చమటతోతడిసిన చెక్కిళ్ళమీద ముద్దెట్టుకోవాలనిపించింది. దాన్ని నగ్నంగా చేసి...అనుభవించి, అలిసిపొయ్యేట్టు చేద్దామనిపించింది. కానీ, నాగమ్మ చిన్నముండయితేనేంగాక, ఓపట్టాన వొప్పుకొని చావలేదు. తను ఎంతో 'ప్రేమ'తో కావిలించుకొని, కళ్లమీద ముద్దుపెట్టుకోబొయ్యేసరికి, కళ్లల్లో తడి కనిపించింది. అయినా తను వూరుకొన్నాడటగానీ, చివరికి తను అనుకొన్నంతాచేశాడు. తను సగంనమిలిన తమలపాకుతొక్కు దానిచేత తినిపించాడు. అది మొదట్లో తిననని మొరాయించింది. బలవంతాన నోరుపెగిల్చి తనేకుక్కాడు.

తనకు ఈరోజుకీ బాగాజ్ఞాపకం వుంది. ఆరాత్రి తను ఎంతసుఖంగా గడిపాడు! అటువంటి ఆనందం ఏ నెలరోజుల్లో తప్పిస్తే మళ్లీ ఈ ఇరవై ఏళ్లల్లో రానేలేదు. నాగమ్మ వూరికే వులికిపడేది. మొదట్లో దానికి చచ్చేంత చక్కలిగిలి. రానురాను అలవాటయిపోయిందిలే. అప్పటికి దానికి సరిగ్గా పూర్ణమ్మే యీడే! అంతే—అట్లాగే వుండేది...

గదిలోనించి రాజారావు మెల్లగా నవ్వటం వినిపించింది. వీడు—ఈ రాజాయ్ వెధవ—పూర్ణాన్ని ఏం చేస్తున్నాడు? ఎందుకూ విరగబడి అట్లా నవ్వుతాడు? పూర్ణానికి చక్కలిగింత పెట్టిచచ్చాడేమో! దానిగ్గూడా మహాచక్కలిగిలి. ఒంటిమీద చెయ్యివేస్తే చాలు, మెలికలు తిరిగిపోతూ నవ్వుతుంది. వీడు—ఈరాజిగాడు దాన్ని ఏంచేశాడు? ఏం చేస్తాడో! తన పూర్ణం అట్లా తలుపుదగ్గర నిలబడివుంటే వాడు రమ్మని పిలిచివుంటాడు. పాపం! సిగ్గుతో ఇది పోదు. వాడు చెయ్యిపట్టుకొని లాగి, తనకూతుర్ని కావిలించుకొని, కళ్ళమీద—పూర్ణం కళ్లు తెల్లగా ఎంత బాగుంటయ్యని, బుగ్గలమీద, పెదాలమీద, వెధవ సిగరెట్ వాసనకొట్టే నోటితో ముద్దుబెట్టుకొంటాడు. పూర్ణమ్మ కళ్లలో నీళ్లు తిప్పుకొంటుంది. పాపం! మరీ చిన్నదాయె. వీడికి దయ చచ్చిందా? ఏడుస్తున్నదాన్ని వొదలకుండా—తను నాగమ్మను అంతేగా చేసింది. మొదటప్పుడు నాగమ్మ ఏడిచింది, దణ్ణంగూడా పెట్టింది. ఐతే వొదిలాడా తను?

వాడుగూడా తన పూర్ణని అంతే చేస్తుంటాడు. వెధవ. ఎందుకో రాజారావంటే తనకు మొదట్నుంచీ కోపంగా వుంటుంది. పాపం! రాజారావు తనకేం ద్రోహంచేశాడు? తను ఎట్లాచెపితే అట్లా వింటాడు. "బావా. బావా" అంటూ ప్రాణాలువిడుస్తాడు. ఇంతచేసినా అదంతా దొంగవినయం కిందనే తనకు అనిపిస్తుం దెందుకని? వాణ్ని చూస్తుంటే నిజంగా తనకు ఎక్కడ మండాలో అక్కడ మండుతుంది. వాడు—తన పూర్ణకి మొగుడు—గదిలోజేరి, దాన్ని కావిలించుకొని,

వొత్తుకొని, ముద్దుబెట్టుకొని, చెవిలో ఏమిటేమిటో చెబుతాడు. కన్నాడు, పధ్నాలుగేళ్లు పెంచాడు...ఎంత అందంగా వుంటుంది పూర్ణం! అది చిన్నచిన్న పెదాలగుండా నవ్వుతుంటే, కాంతి వొస్తున్నట్లుంటుంది. పమిటలోనించి కనపడే రొమ్ముల్ని, ఆ నవ్వుని వీడు అనుభవించనా ఇంతకాలం పెంచింది? ఇంత అందాన్ని వాడికి వొప్పగించటానికా? వాడు దానిచెవిలో ఏమేం చెబుతుంటాడో? మెళ్లో గొలుసు చూసే వొంకతో, అట్లా ఆ చిన్ని రొమ్ములకు వేళ్ళు తగిలిస్తాడు గావును. దాని పక్కనే కూచుని, తను సగం కొరికిన దాన్ని, పూర్ణం—పిచ్చిముండ—దానికి తినిపిస్తాడు. దాన్ని దగ్గిరిగా తీసుకొని, భుజాలమీద చేతులువేసి అది కిందకి చూస్తుంటే మధురమైన ముద్దుపెట్టుకొంటాడు.

సీతారామయ్య గుండె ఝల్లుమంది! శరీరం గరిపొడిచింది. ఏమిటి? తన కిట్లా వుద్రేకం కలుగుతోందేం? ఛీ పాడు! కూతురూ, అల్లుడూ సలక్షణంగా గదిలో వుంటే తనకీ దరిద్రపు ఆలోచనలేమిటి? రాజారావు తననేం చేశాడూ అతనిమీద కోపానికి! తనసొమ్మేదో వాడు బలవంతాన అపహరించినట్లు అనిపిస్తుందేం? వాడు పూర్ణంతో మొన్నపోయిన పండగనాడు వంటింటిలో మాట్లాడుతుంటే, తనకు కారంపూసుకొన్నట్లుగావుంది. నిర్భయంగా దాని భుజాలమీద చెయ్యివేసి మాట్లాడుతున్నాడు వెధవనవ్వుతో. తనకెందుకు వాడిమీద అంతకోపం? అప్పుడే వాడు చేసినపనికి? దేనిమీదో వంకబెట్టి అరిచాడు తను. అసలు వాణ్ణిచూస్తుం

టేనే
తప్పి నకు అరికాలిమంట నెత్తికెక్కుతోంది. ఇక గతిలేక
వాడితో తాను సరిగా మాట్లాడనా...?
మూల గాజుల చప్పుడు, గుసగుసలు వినిపిస్తున్నై—ఏదో
లాంటి దానితో సహా—

ఏంచే సీతారామయ్య నెత్తురు వేడెక్కింది. వీడు పూర్ణని
పడుత న్నట్లు? నగ్నంగా చేసి—మంచంమీద...వుద్రేక
గదిత న్నాడు తను...మరీ తన కిట్లా పుట్టిందేం? లేచి ఆ
జుట్టు ప్రలుతీసి, రాజారావును తన్నాలనిపించింది. వాణ్ని
పించిం కొని బరబరా బైటికిలాగి, నెత్తురుపడేట్టు గుద్దాలని
యవ్వ . తన పూర్ణను వీడు అనుభవించనా? అంతఅందాన్ని,
న్ని వీడు—ఈ వెధవ...!

వెలు సీతారామయ్య లేచి, చుట్ట వెలిగించాడు. అగ్గిపుల్ల
దూర లో వొక్కసారి వసారా అంతా కలియజూశాడు.
పక్క గా, చివర, నాగమ్మ పడుకొనివుంది చంటివాణ్ని
యిట్టు వేసుకొని. ఆమెకుగూడా నిద్రపట్టట్లేదు. అటూ
మసులుతోంది.

కొచ్చి తన జీవితంలో గడిచిపోయిన అనుభవాలు జ్ఞాపకాని
వచ్చి నాగమ్మకు. పూర్ణకు అచ్చంగా తన పోలికే
మూ . తన కార్యంనాటికి పూర్ణమ్మ ఈడేవుంది తను. పద
దన్నా ఏడు సగం పడిం తరవాత సమర్తాడింది. యాడా
కాగా గడవనిచ్చాడా సీతారామయ్య! మూడో సమర్త
తనకు కార్యం చేశారు తనకు. చిన్న బొందా యె! అప్పుడు
పక్క — కార్యమంటే ఎందుకో భయంవేసింది. చుట్టు
ఆడవాళ్ళు కార్యాన్ని గురించి చెబుతుంటే వూరికే

వినబుద్ధయ్యేది తనకు. అయితే భయంకూడా వేసేది. అయినా అనుకొన్నంత భయంకరంగా ఏమీవుండదు. మొదట మొదట్లో కొంచం కష్టంగావుండేమాట నిజమే. కానీ అంత కష్టంలోనూ, ఎక్కడో ఆనందం కనిపిస్తూనే వుండేది. ఆయన మాత్రం వూరికే తొందరపడ్డాడుగానీ, కార్యంనాటికి ఎన్నేళ్లున్నయ్యేం—రాజారావుకున్నన్నేగా!

అందరూ బంతులాడించారు తమచేత. అసలు మొదట్నుంచీ ఈయన్ది కొంటెబుద్ధే! అంతమంది ఎదటా చెండును రొమ్ముల కేసి కొట్టాడు, ఏమిటో ఆ తొందర? గుండెలు జల్లుమన్నయ్ తనకు. వాళ్ళంతా మొగ్గలు తొడిగింది. ఆయన మెడకు గంధంరాస్తూ కొంటెపనిచేశాడు. తిమ్మిరి ఎక్కినట్లయింది. అందరూ పొయ్యారు తమను వొంటరిచేసి, బైట గొళ్లెంబెట్టి. తను తలుపుదగ్గిర నిలబడింది. ఆ వాతావరణం ఎంత వుద్రేకంగా, హాయిగా వుంటుంది. ఆయన తొందర పడ్డాడుగానీ, కాసేపు ఆగినట్లయితే తనే ఆ వుద్రేకానికి తట్టుకోలేక పిలిచేది.

ఆయన చెయిబట్టుకొని దగ్గిరకులాగి, తనవేపు తీసుకొంటుంటే తను ఈలోకంలోవుందా? ఏదో రసజగత్తులోకి వెళ్లిపోయింది. అలవాటు లేకపోవటంచేత మొదట కొంచెం 'ఇది'గా వుంటుంది. ఎంతగొప్పగా, అనూహ్యంగా వుంటుందీ తరవాత!

అటువంటి మహత్తర అనుభవాలు కలిగిస్తున్నందుకు, ఆయనగారి పాదాలు ముద్దుపెట్టుకోవాలనిపించింది తనకు. ఆ

అనుభవం తను అనుకున్నదానికన్న ఎక్కువ ఆనందాన్ని ఇచ్చింది.

గదిలోనించి గాజులు చప్పుళ్ళు, గుసగుసలు వినిపిస్తున్నయ్. నాగమ్మ తలెత్తి గదివేపు చూసింది. గదిలో వున్న దీపం, పూర్తిగా తగ్గించబడింది గావును, చూరుగుండా ఏమీ వెలుతురు రావటల్లేదు. బలమైన ఉచ్ఛ్వాస నిశ్వాసాలు, మందపు కాంతిలోగుండా పరుచుకొంటూ వొస్తున్నయ్.

పూర్ణమ్మను రాజారావు.....పిచ్చికుంక. పూర్ణకు ఏమీ తెలీదు యింకా. పాపం పూర్ణ మూలుగుతుంది గూడాను. తన కూతురుగూడా ఆనాడు తను అనుభవించిన సుఖాన్ని ఇప్పుడు అనుభవిస్తూంటుంది.

అట్లా చెయిబట్టుకొని దగ్గిరికి లాక్కున్నప్పుడు పూర్ణ కలల్లోకి వెళ్ళిపోదూ? రాజారావు దాని నడుంచుట్టూ చెయ్యివేసి...రాజారావు చాలా మంచివాడు. మొదటెనించీ ఎందుకనో తనకు అతనంటే మంచి అభిమానముంటోంది. సిగ్గుగావునుపాపం! సరిగ్గా నోరు తెరిచి ఏదీ అడగలేకుబిడ్డడు. 'అక్కయ్యా! అక్కయ్యా!' అని ముద్దుగా పిలుస్తాడు. ఈ మనిషిది మరీ గడ్డితినేబుద్ధయిందేం? ఎంతమనసుండి అడిగాడో గడియారం! వందపెడితే గడియారం. వందపాతిక బెడితే గడియారం. మొన్న పెసలమ్మిన డబ్బుందిగా. ఏం వొకగడియారం కొనిపెడితే? ఒట్టి పీనాసిగుణంమరీ! డబ్బుకీ ప్రాణానికీ లంకెవేసుకొంటాడు. అప్పటికీ తను ఎంతపోరు బెట్టింది! ఎవరైనా వినేవాళ్ళకు చెపుతారు...

వాళ్ళిద్దరూ గదిలో ఏం చేస్తుంటారో? లేచివెళ్ళి మెల్లగా తలుపుసందులోగుండా చూసింది. పూర్ణ వొంటి మీద బొత్తిగా గుడ్డలేదు. రాజారావు దగ్గిర కూచోబెట్టు కున్నాడు. ఎదురుగ్గా దానిభుజాలమీద చేతులువేసి ఏమిటో చెప్తున్నాడు. నాగమ్మవొళ్లు పులకరించింది. వెంట్రుకలు నిక్కబొడిచాయి. వొంట్లో ఏమిటో వెచ్చని ఆవిరి పొంగి నట్లుగా వుంది. పూర్ణను—రాజా అట్లా చేస్తుంటే, అదంతా తనకు జరిగినట్లుగానే వుంది. ఆమెకు రాజారావుమీద గొప్ప మమకారం కలిగింది. కాసేపుచూసి తిరిగివొచ్చి చంటివాణ్ని దగ్గిరగా-చాలాదగ్గిరగా తీసుకొని పడుకొంది.

పూర్ణ--ఏంజరిగిందో తెలీదు కాని, పగలబడి నవ్వు తోంది మెల్లిగానే! దానికి వల్లమాలిన చక్కలిగిలి. రాజా రావు మరీకొంటెమనిషి. దానికి కిత కితలు పెట్టివుంటాడు. నాగమ్మకు ఎటో, ఎక్కడికో, తేలిపోతున్నట్లుగావుంది. ఆబాధానందానికి తట్టుకోలేక లేచింది. కాసేపు తిరుగుదామని దొడ్లోకి వెళ్ళింది.

సీతారామయ్యకు పూర్ణ అట్లా నవ్వటం ఎబ్బెట్టుగా వుంది. ఈ వెధవ దానికి చక్కలిగిలి పెట్టివుంటాడు. దౌర్భా గ్యుడు! అదేం రోగం! దాన్ని అట్లా చిన్నముండనుచేసి ఆడిస్తున్నాడు, అనాగరికంగా. అల్లుడిమీద పరమ అసహ్యం, కోపం, వొకరకమైన అసూయ కలిగింది. తుపుక్కున వూసి చుట్టకాల్చాడు మళ్ళీ. అగ్గిపుల్లవెలుతురులో, అప్పుడే నాగమ్మ దొడ్లోకిపోవటం కనిపించింది. సీతారామయ్యకు మనస్సులో తళుక్కున మెరిసింది మెరుపు. చుట్టతీసి వసారా

ఆ మూలనుంచి ఈ మూలకు చూశాడు. అందరూ నిద్రలు పోతున్నట్లుగా వున్నారు. చుట్టపా శేసి తనూ దొడ్లోకి వచ్చాడు. నాగమ్మ రోటిమీద కూర్చునివుంది, మబ్బువేపు చూస్తూ. సీతారామయ్య కాసేపు భార్యతో ఏమిటో మెల్లిగా మాట్లాడాడు.

'సరేలే! ఎవరన్నాచూస్తే నవ్వుతారు' అన్నది. ఆమాట వూరికే పైకిమాత్రమే అన్నదనీ, తను అడిగింది ఆమెకు యిష్టమేననీ, ఆ స్వరం ధ్వనిస్తోనేవుంది.

'అంతా నిద్రపోతున్నారు. అయినా యిప్పుడెవరు లేచి చూస్తార్లే' అన్నాడు సీతారామయ్య నాగమ్మ వీపు మీదుగా చేతిని పోనిచ్చి లాక్కుంటూ.

'ఏమిటో పాడుజన్మ' అంటూ నాగమ్మ భర్తవైపుకు జరిగింది. సీతారామయ్య పమిడిపత్తి చెట్టుచాటుకు నాగమ్మను తీసుకెళ్ళి కావిలించుకొన్నాడు. చీకట్లో నాగమ్మ పెదాలను ఆత్రంగా వెనుకుతున్నాడు. నాగమ్మ అతనికి మొఖం అందించింది.

గదిలోనుంచి గాజుల చప్పుడు గుసగుసలు వినిపిస్తున్నాయి.

సీతారామయ్యకు అల్లుడిమీద విపరీతమైన రోతకలిగింది. కోపంవచ్చింది. ఆ కసినంతా నాగమ్మమీద ప్రయోగించి తృప్తిపడుతున్నాడు. నాగమ్మకు కూతుర్ని రాజారావు చేస్తున్న...సంగతి మెదిలింది మనసులో. కూతురు అప్పుడు పొందుతున్న మధురానుభవం స్మృతికొచ్చింది. వుద్రేకపూరితమైన తియ్యని మత్తుతో భర్తను తనవేపుకు హత్తుకుంది.

VILLAGE PANCHAYAT LIBRARY ... CHITTOOR DT. ... NDYAM.